# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష
- గులాబీ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్న యువత
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్
- బీఆర్ఎస్‌లో సుమారు 500 మంది చేరిక.. ఆహ్వానించిన ఎమ్మెల్యే



కాశీబుగ్గ : డప్పు కొడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

కరీమాబాద్, అక్టోబర్ 3 : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం పాలన కొనసాగుతోందని, సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. మంగళవారం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి చెవ్వ శివరామకృష్ణ దాదాపు 500 మందితో ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి యువత స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లోకి చేరుతోందన్నారు. ప్రజలందరూ బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా తెలంగాణలో టీఆర్ఎస్‌కు ఎదురులేదన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతున్నారన్నారు. పార్టీని నమ్ముకుని వచ్చిన వారికి అండగా ఉంటామన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీలోని కొత్త, పాత తేడా లేకుండా నాయకులు కలసికట్టుగా ముందుకు సాగాలన్నారు. బీఆర్ఎస్‌లోనే సామాన్యులకు సైతం అవకాశాలు వస్తాయన్నారు. పార్టీ బలోపేతానికి అందరం పని చేయాలన్నారు. బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల కుటిల రాజకీయాలు ప్రజలకు తెలుసన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం చేస్తున్న పనులను క్షేత్రస్థాయిలో వివరించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారన్నారు సీఎం కేసీఆర్ సహకారం, మంత్రి కేటీఆర్ అండదండలతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పనులు చేపడతానని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వనం రెడ్డి, రైతు బంధుసమితి కోఆర్డినేటర్ కంకణాల సంపత్‌రెడ్డి, కార్పొరేటర్ అరుణ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**అభివృద్ధే ప్రధాన లక్ష్యం**

కాశీబుగ్గ : నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. 3వ డివిజన్‌లోని ఆరెపల్లి, పైడిపల్లి, కొత్తపేటలో పలు అభివృద్ధి పనులకు మేయర్ గుండు సుధారాణితో కలిసి శంకుస్థాపన చేశారు. పైడిపల్లిలో డప్పు చప్పుళ్లతో కళాకారులు వారికి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విలీన గ్రామాల అభివృద్ధికి అధిక మొత్తంలో ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. 3వ డివిజన్ పరిధిలో రూ.6.90కోట్లతో సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. విలీన గ్రామాలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి, అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిలా అధ్యక్షురాలు ఎల్లావుల లలితా కుమార్ యాదవ్, కార్పొరేటర్ జన్ను షీబారాణి అనిల్, వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ, మాజీ కార్పొరేటర్ వీర భిక్షపతి, 3వ డివిజన్ అధ్యక్షుడు నేరెళ్ల రాజు, నాయకులు జన్ను రాజయ్య, ఇట్యాల శిరీషా సతీశ్, పండుగ రవీందర్‌రెడ్డి, దయ్యాల వేణు, జన్ను సారంగపాణి(జేఎస్‌పీ), మంతుర్తి కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.



ప్రతిపక్షాల ఫేక్ న్యూస్‌ను ప్రొజెక్టర్ ద్వారా సోషల్ మీడియా వారియర్స్‌కు చూపిస్తున్న వై సతీశ్‌రెడ్డి

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- సబ్బండ వర్గాల సంక్షేమమే సర్కారు ధ్యేయం
- ఓటమి భయంతోనే కాంగ్రెస్, బీజేపీ అసత్య ప్రచారం
- బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం, రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి
- డివిజన్ కేంద్రంలో వారియర్స్ ఆత్మీయ సమ్మేళనం

స్టేషన్ ఘన్‌పూర్, ఆక్టోబర్ 3: స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని, ఈ క్రమంలోనే బీఆర్ఎస్‌పై ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టడంలో సోషల్ మీడియా వారియర్స్ కృషి చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఈఆర్ఎల్ గార్డెన్‌లో నిర్వహించిన సోషల్ మీడియా వారియర్స్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, విశిష్ట అతిథిగా రెడ్కో చైర్మన్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వై సతీశ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీహరి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని కొన్ని తండాలు, గ్రామాల్లో వచ్చే ఎన్నికల్లో కడియం శ్రీహరికే ఓటు వేయాలని తీర్మానం చేసుకున్నారని తెలిపారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓటమి భయంతో ప్రతిపక్ష పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టడంలో ముందుండాలన్నారు. అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, వాటిని ప్రతి ఇంటా ప్రచారం చేయాలన్నారు. రానున్న రెండు నెలలు సోషల్ మీడియా వారియర్స్ కష్టపడి పనిచేసి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసే సోషల్ మీడియా వారియర్స్‌ను సంక్షేమ పథకాలు అందించి ఆదుకుంటానని, యువతపై వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు.

**అసత్య ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలి : సతీశ్‌రెడ్డి**

తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్ర అభివృద్ధికి సహకరించని కాంగ్రెస్, నిధులు కేటాయించని బీజేపీలు అస త్య ప్రచారాలతో ప్రజలను నమ్మించి ఓటర్లను మభ్యపెట్టాలని చూస్తున్నాయని, ఆయా పార్టీలు చేసే అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని సోషల్ మీడియా వారియర్స్‌కు సతీశ్‌రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వంపై కాంగ్రెస్, బీజేపీ బ్రేకింగ్ న్యూస్ అంటూ సోషల్ మీడియాలో పోస్టు చేసిన వీడియోలను ప్రొజెక్టర్ ద్వారా చూపిస్తూ వారికి అవగాహన కల్పించారు. అలాగే ఇతర పత్రికలు, చానల్స్ జరిగిన సంఘటనకు విరుద్ధంగా ప్రచురిస్తున్నాయని, అసత్య ప్రచారాలాను తిప్పి కొడుతూనే, ఫేక్ న్యూస్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. రెండు నెలలు కష్టపడాలని, ఎన్నికల అనంతరం వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, బూర్ల శంకర్, రాజేశ్ నాయక్, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, సర్పంచులు కోతి రేణుకా రాములు, ఎర్రబెల్లి శరత్, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్‌చార్జి రంగు రమేశ్, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు ఎల్మకంటి నాగరాజు, కడియం యువసేన సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎండీ హఫీజ్, కడియం యువసేన స్టేషన్ ఘన్‌పూర్, చిల్పూర్, జఫర్‌ఘడ్, రఘునాథపల్లి, వేలేరు మండలాల అధ్యక్షులు జీడీ ప్రసాద్, ఇల్లందుల విజయ్, వడ్లకొండ శివప్రసాద్, నర్సింహా, అనుదీప్, కడియం యువసేన ప్రధాన కార్యదర్శి సౌదరపల్లి సంపత్‌రాజ్, ఉపాధ్యక్షుడు పల్లె శ్రీనివాస్, బూర్ల రాజు, కట్ల అఖిల్, కొర్రె వెంకటేశ్ నాయక్ పాల్గొన్నారు.

# హామీలన్నీ నెరవేర్చాం

- చెప్పనివి కూడా చేసి చూపినం
- సీఎం కేసీఆర్ సారథ్యంలోనే గ్రామాల సమగ్రాభివృద్ధి
- మరోసారి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- రూ. 5కోట్ల 40లక్షల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- బతుకమ్మ చీరెలు, క్రీడాసామగ్రి పంపిణీ



కేశవాపూర్-అంబాల రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

ఎల్కతుర్తి, అక్టోబర్ 3 : ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని కేశవాపూర్ గ్రామంలో సుమారు రూ. 5.40కోట్ల అభివృద్ధి పనులకు జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్‌తో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మొదటగా గ్రామస్తులు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను డప్పుచప్పుళ్లతో ఘనంగా స్వాగతం పలికారు. తర్వాత తెలంగాణ తల్లి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలోనే గ్రామాలు, పట్టణాలన్ని సమగ్రాభివృద్ధి చెందాయని అన్నారు. సీఎం కేసీఆర్ గొప్ప దార్శనీకుడని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ పల్లెలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దారన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పంచాయతీ భవనాలు, పల్లెప్రకృతి వనాలు, అంతర్గత రహదారులు, మురుగునీటి కాలువలు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన నీరు, గ్రామాలకు లింకు రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించామన్నారు. మిషన్ కాకతీయతో చెరువులను బాగు చేసుకుంటే నేడు భూగర్భ జలాలు ఉబికివస్తున్నాయన్నారు. దీంతో రైతులు రెండు పంటలను పండించుకుంటున్నారన్నారు. తాను నియోజకవర్గంలో ఇచ్చిన హామీలతో పాటు మరికొన్ని ఇవ్వని హామీలను కూడా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమలు చేసినట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. కాగా, నియోజకవర్గంలోనే మొదటిసారిగా కేశవాపూర్ గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరలతో పాటు క్రీడా మైదానాలకు క్రీడా సామగ్రిని సర్పంచ్, కార్యదర్శులకు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. క్రీడా సామగ్రిని యువత సద్వినియోగం చేసుకొని ఆయా క్రీడల్లో నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. కాగా, కేశవాపూర్ నుంచి గుంటూర్‌పల్లె వరకు రూ.90లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు పునరుద్ధరణ, కేశవాపూర్ నుంచి రామకృష్ణాపూర్ వరకు రూ.1.20కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు, అంబాల వరకు రూ.3.40కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు, బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అలాగే, రూ. 29లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, రూ.16లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన, రూ.4.60లక్షలతో నిర్మించిన గౌడ సంఘం భవనాలను ప్రారంభించారు.

**బీఆర్ఎస్ పార్టీలో చేరికలు**

కేశవాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కడిపికొండ దేవేందర్‌రెడ్డితోపాటు 50 మంది వరకు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ కండువా కప్పి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడనయ్యే బీఆర్ఎస్‌లో చేరినట్లు దేవేందర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేశ్, సర్పంచ్ ఈర కృష్ణవేణి, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ పోరెడ్డి రవీందర్‌రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ ఎల్తూరి స్వామి, మార్కెట్ డైరెక్టర్ తంగెడ మహేందర్, ఎంపీడీవో తూర్పాటి సునీత, వైద్యుడు సయ్యద్ ఎఖ్తేదార్ అహ్మద్, పీఆర్ ఏఈ ప్రణవ్, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు, కడారి రాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొడిశాల సమ్మయ్య గౌడ్, నాయకులు గొల్లె మహేందర్, చల్లా రవీందర్‌రెడ్డి, మేకల బాపురావు, చల్లా రాంరెడ్డి, ఈర మహేందర్, ఉమ్మారెడ్డి, అబ్బనవేన రాజయ్య, మోడం సమ్మయ్యగౌడ్, దేవేందర్‌రావు, సామల సురేశ్‌రెడ్డి, వేముల శ్రీనివాస్, చెవుల కొమురయ్య, హింగె శివాజీ, ఆరెపల్లి అర్జున్, సంపత్, శ్రీకాంత్‌యాదవ్ పాల్గొన్నారు.

